# శిక్షణతో పాటు ఉపాధి

## జహీరాబాద్‌కు హోటల్ మేనేజ్‌మెంట్ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల మంజూరు

- నేడు ప్రారంభించనున్న మంత్రి హరీశ్‌రావు
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థినులు, తల్లిదండ్రులు



కవేలి హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల

కోహీర్, అక్టోబర్ 6: బీసీ యువతులకు శిక్షణ నందించి ఉపాధిమార్గం చూపించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా జహీరాబాద్ నియోజకవర్గానికి మహాత్మా జ్యోతిబాపూలే హోటల్ మేనేజ్‌మెంట్ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలను మంజూరు చేశారు. కోహీర్ మండలంలోని కవేలి జాతీయ రహదారి పక్కన ఉన్న హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో శనివారం మంత్రి హరీశ్‌రావు చేతులమీదుగా తరగతులు ప్రారంభించనున్నారు. పలు ప్రాంతాలకు చెందిన మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాలల్లో హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఇంటర్ పూర్తి చేసిన బీసీ విద్యార్థినులకు బీఎస్సీ డిగ్రీ కోర్సులో మూడు సంవత్సరాలపాటు శిక్షణనివ్వనున్నారు. శిక్షణ పొందిన యువతులకు పలు ప్రాంతాల స్టార్ హోటళ్లు, విమానాలు, బేకరీల్లో ఉపాధి కల్పించనున్నారు. తమ ప్రాంతానికి మహిళా డిగ్రీ కళాశాలను మంజూరు చేసినందుకు విద్యార్థినుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### తరగతుల నిర్వహణకు అనుకూలం

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని కవేలి జాతీయ రహదారి పక్కన ఉన్న హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల భవనంలో శనివారం మహిళా డిగ్రీ కళాశాలను ప్రారంభించనున్నారు. 2017లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రూ.12కోట్ల వ్యయంతో 5ఎకరాల్లో అద్భుతమైన భవనాన్ని నిర్మించారు. హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలను మంత్రి హరీశ్‌రావు చేతులమీదుగా 2017, ఆగస్టు 3న ప్రారంభించారు. 2017-18లో బీఎస్సీలో 15 మంది, 2018-19లో 14 మంది, 2019-20లో 7మంది జాయిన్ అయ్యారు. మొత్తానికి మూడు సంవత్సరాల బీఎస్సీ కోర్సుతో పాటు 18నెలల క్రాఫ్ట్ కోర్సును అందించారు. ఇందులో కూడా పలు రాష్ట్రాలకు చెందిన 15మంది యువత శిక్షణ పొందారు. కానీ కరోనా ప్రభావంతో కళాశాలలో రెండేండ్లుగా ఎవరూ జాయిన్ కాలేదు. విషయం తెలుసుకొన్న మంత్రి హరీశ్‌రావు బీసీ యువతులకు శిక్షణ కోసం మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో శనివారం మహాత్మా జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలను మంత్రి ప్రారంభించనున్నారు. 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి తరగతులు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వం సహృదయంతో తీసుకొన్న ఈ నిర్ణయంతో బీసీ విద్యార్థినులకు ఎంతగానో మేలు కలుగనున్నది.

### భవనం సిద్ధంగా ఉంది



హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో శిక్షణ పొందడానికి భవనం సిద్ధంగా ఉంది. 60మందికి సరిపడే విధంగా హాస్టల్ భవనం ఉంది. తాగునీరు, కరెంటు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి. హౌస్ కీపింగ్, కిచెన్ రూమ్, ఫ్రంట్ ఆఫీస్, బేకరీ, తదితర ఎనిమిది రకాల అంశాల్లో శిక్షణ పొందవచ్చు. శిక్షణ తీసుకున్న ప్రతిఒక్కరికీ కచ్చితంగా ఉపాధి లభిస్తుంది.

**- వినయ్‌కుమార్‌రెడ్డి,**
**హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల సిబ్బంది**

# బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు సుభిక్షం


సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, తదితరులు

- బీఆర్ఎస్‌ను మళ్లీ గెలుపించుకుందాం
- ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

శివ్వంపేట, అక్టోబర్ 6: సీఎం కేసీఆర్‌తోనే గ్రామాలు సుభిక్షంగా ఉన్నాయని, రాష్ట్రంలోని గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉన్నాయని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండల పరిధిలోని గూడురు గ్రామంలో రూ.కోటి51లక్షలతో పూర్తైన సీసీరోడ్లు, బస్టాండ్, పల్లె ప్రకృతివనం, వైకుంఠధామం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, పాఠశాలకు ప్రహరీ పనులు పూర్తి కావడంతో స్థానిక సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధి ప్రతి గ్రామంలో కళ్ల ముందే కనబడుతున్నదన్నారు. అభివృద్ధికి అనునిత్యం అండగా ఉంటున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి మరోసారి అవకాశమిచ్చి గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. గ్రామ అభివృద్ధికి పాటుపడిన సర్పంచ్ స్వరాజ్యలక్ష్మిశ్రీనివాస్‌గౌడ్‌ను, పాలకవర్గాన్ని అభినందించారు. అనంతరం గ్రామానికి చెందిన ఎనిమిది మందికి బీసీ బంధు చెక్కులు, మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు క్రీడా స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైడి శ్రీధర్‌గుప్తా, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు లావణ్యామాధవరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, ఎంపీటీసీ గోవింద్‌నాయక్, బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం, కోఆప్షన్ సభ్యుడు లాయక్, ఉపసర్పంచ్ జ్యోతీచరణ్, సీనియర్ నాయకులు యాదాగౌడ్, భీమనపల్లి మురళి, బేగరి నర్సయ్య, బేగరి శ్యామల ఉన్నారు.

# మంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

ఝరాసంగం, అక్టోబర్ 6: ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు శనివారం సంగారెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరవుతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచయ్యస్వామి తెలిపారు. మంత్రి రాక కోసం బర్దిపూర్ గ్రామా శివారులోని హెలికాప్టర్ దిగేందుకు హెలీపాడ్‌ను ఇప్పటికే సిద్ధం చేసినట్లు చెప్పారు. ఝరాసంగం మండల కేంద్రానికి రూ.5 కోట్లతో మంజూరైన నాలుగు లేన్ల ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేస్తారు. అనంతరం బిడెకన్నె గ్రామంలో 96 మంది రైతులకు 140 ఎకరాల వ్యవసాయ భుమికి సంబంధించిన పట్టాలను పంపిణీ చేస్తారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన 52 బోర్‌మోటర్ల ప్రారంభానికి హాజరవుతారు. జహీరాబాద్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన సభకు మండలంలోని ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మంత్రి రాక కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపనుంది.

# బీఆర్ఎస్‌లోకి 'కంఠారెడ్డి'

మెదక్ మాజీ డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హైదరాబాద్‌లో శుక్రవారం తన అనుచరులతో కలసి మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్


కంఠారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే, డబ్ల్యూసీ చైర్‌పర్సన్


విజయసంకేతం చూపిస్తూ..


బీఆర్ఎస్‌లో చేరిన అనంతరం కార్యక్రమంలో మాట్లాడుతున్న కంఠారెడ్డి

# మహిళా సాధికారతే లక్ష్యం కావాలి

## ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ చీఫ్ కమిషనర్ మధుస్మిత


మంజీరా బ్రాండ్ పేరుతో మహిళలు తయారు చేసిన వస్తువులను పరిశీలిస్తున్న చీఫ్ కమిషనర్ మధుస్మిత, తదితరులు

పుల్కల్, అక్టోబర్ 6: మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేయాలని ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ చీఫ్ కమిషనర్ మధుస్మిత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దత్తత గ్రామమైన గొంగ్లూర్‌లో ముందుగా ఐటీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగాణాన్ని చీఫ్ కమిషనర్ మధుస్మిత ప్రారంభించారు. అనంతరం గొంగ్లూరు గ్రామంలో మంజీరరా బ్రాండ్ పేరుతో మహిళా సంఘాలుగా ఏర్పడి వస్తువులు తయారు చేసి ఇతర దేశాలకు పంపించడం గొప్ప విషయమన్నారు. సర్వోదయ ఉమెన్ ఎంటర్‌ప్రైజెస్‌కు వచ్చిన నూతన యంత్రాలను సంగారెడ్డి కలెక్టర్ శరత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ చీఫ్ కమిషనర్ మధులత మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేసి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. కలెక్టర్ శరత్ మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే కానిది ఏది లేదని నిరూపించారన్నారు. అనంతరం సింగూరు ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు నీటి సామర్థ్యం, గేట్ల వివరాలను నీటి పారుదలశాఖ డిప్యూటీ డీఈ నాగరాజును అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఎస్పీ రమణకుమార్, అదనపు కలెక్టర్ మాధురి, డీఆర్డీఓ శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పల్లె సంజీవయ్య, సర్పంచ్ రాంసాని లక్ష్మీరాం చంద్రారెడ్డి ఉన్నారు.